# ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి బస్టాండ్ పరిశీలన



**టీ మీడియా, ఏప్రిల్ 6, పాల్వంచ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి సోమవారం పాల్వంచ బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ మార్గం గుండా వెళ్తూ ఆయన పాల్వంచ బస్టాండ్‌లో ఆగి బస్టాండ్‌లో ఉన్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. బస్టాండులో మలమూత్ర విసర్జన శాలలు సక్రమంగా పని చేయడం లేదని, అలాగే వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్టాండ్ సక్రమంగా లేదని దాన్ని పూర్తిస్థాయిలో బాగు చేయించాలని, పాల్వంచ బస్టాండ్ లోకి ప్రయాణికులు వచ్చి పోయేందుకు, వాహనాలు తీసుకుని లోపలికి రావాలన్నా పలు ఇబ్బందులు పడుతున్నారని విషయంపై బీఆర్ఎస్ కార్పొరేటర్ సింధు తపస్వి ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అలాగే సామాజిక సేవా కార్యకర్త ఎడ్లపల్లి శ్రీనివాస్ బూర్గంపాడు బస్టాండ్

మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 81
సంచిక : 202
పేజీలు : 3
మంగళవారం, ఏప్రిల్ 07, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# ఫీజు దందా

## -ప్రయివేట్ స్కూల్స్‌లో నియంత్రణ చట్టానికి లభించని మోక్షం

**మధ్యతరగతి తల్లిదండ్రులకు అత్యంత మోయలేని భారంగా పిల్లల స్కూల్ ఫీజులు మారాయి. ఫీజుల నియంత్రణ చట్టం అమలు కాకపోవడం అవకాశంగా తీసుకుని, జిల్లాలో కొందరు యాజమాన్యాలు దందాలు కొనసాగిస్తున్నాయి. బోధన సిబ్బందికి రూ.10 వేలకు మించిన జీతం ఇవ్వని వారు కూడా ఒక్కో విద్యార్థి నుంచి రూ.40 వేల నుంచి రూ.1 లక్షకు పైగా వసూలు చేస్తున్నారు. శ్రీ చైతన్య, త్రివేణి, కృష్ణవేణి వంటి సంస్థలతో పాటు న్యూ విజన్, హార్వెస్ట్ వంటి పాఠశాలల్లో కూడా రూ.40 వేలకుపైగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించారు.**

**టి మీడియా, ఏప్రిల్ 4, ఖమ్మం బ్యూరో:**

**-అవకాశంగా తీసుకుంటున్న యాజమాన్యాలు**

**స్వచ్ఛంద సేవ పేరుతో అనుమతులు**

కొన్ని పెద్ద సంస్థలు స్వచ్ఛంద సంస్థల పేరుతో అనుమతులు పొంది, విద్యాహక్కు చట్టం ప్రకారం ఇవ్వాల్సిన 25 శాతం ఉచిత సీట్లను ఇవ్వకుండా, ఇచ్చినట్లుగా చూపిస్తూ దందాలకు పాల్పడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నివాస గృహాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. నెలకు రూ.5 వేల అద్దె వచ్చే గదుల్లో 5 మంది వరకు విద్యార్థులను ఉంచి, రెసిడెన్షియల్ సీట్లు పేరుతో లక్షల్లో వసూలు చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు**

ప్రతి సంవత్సరం 20 నుంచి 30 శాతం వరకు ఫీజులను ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు తల్లిదండ్రులకు భారంగా మారాయి. ఈ అంశంలో ప్రభుత్వాలు కూడా పట్టించుకోకపోవడంతో తల్లిదండ్రులు స్వయంగా స్కూళ్ల ముందు నిరసనలకు దిగుతున్నారు. ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం కూడా దీనిపై స్పష్టమైన చర్యలు తీసుకోలేదనే

మిగతా 3లో








కాంపౌండ్ కూడ సక్రమంగ లేని ఖమ్మలోని ఈ స్కూల్లో ఫీజ్ లక్ష నుండి స్టార్ట్



కరెంట్ వైర్లు వేలాడుతున్న కార్పొరేట్‌గా చెప్పుకొనే స్కూల్..

# ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డు



**-కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా, ఏప్రిల్ 6,ఖమ్మం రూరల్ :** విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థు లకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వాలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మతులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బీ.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు.వంట సిబ్బంది శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వం అమలు చేసే మెనూ ప్రణాళిక పద్ధతులు ద్వారా భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ పదవతరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు వచ్చే విధంగా చొరవ చూపాలని, ప్రత్యేక విద్యా క్లాసుల ద్వారా శిక్షణ ఇస్తూ పోటీ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేసి వాటిలో మంచి ర్యాంకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధులతో కేటాయించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి

మిగతా 3లో





# ప్రజా పాలనలో ప్రజలకు నీళ్ళు కరువు

**-నిర్లక్ష్యంగా అధికారులు**

**టి మీడియా, ఏప్రిల్6 ,ఖమ్మం రూరల్:**కొత్త మున్సిపాలిటీ ఏర్పడినక సమస్యల పరిష్కారం కోసం వేచిచూడాల్సిన పనిలేదు అనుకున్న ప్రజల నమ్మకం కి తుట్లుపడుతున్నట్టుగా అనిపిస్తుంది కొన్ని వార్డుల పరిస్థితి చూస్తే ఎదులపురం మున్సిపాలిటీ 21వ వార్డు పరిధిలోని వాటర్ పైపు లైన్ నాలుగు రోజుల క్రితం పగిలింది అట్టి విషయాన్ని సంబధిత అధికారులకు చెప్పిన ఎవ్వరు కూడా ఈ సమస్య ను పట్టించుకోవటం తో ఇండ్లలో నీళ్ళు లేక సైకిల్ పై బకెట్లతో నీళ్ల తెచ్చుకుంటున్న గ్రామస్తులు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం వదిలి వెంటనే పైప్ లైన్ రిపేర్ చేసి నీళ్ల విడుదల చేయాలని కోరుతున్నారు.ఆన్లైన్ మూల్యాంకనం పై అవగాహన సదస్సు

టి మీడియా, ఏప్రిల్6 ఖమ్మం: : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని అన్ని జిల్లాల్లో డిగ్రీ పరీక్షల మూల్యాంకనం ఆన్లైన్ ద్వారా నిర్వహించనున్నారు. ఇందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ,,పీజీ కళాశాల అధ్యాపకులకు సోమవారం ఖమ్మం నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో అవగాహన సదస్సు

మిగతా 3లో



## చీమలవారిగూడెంలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

**టీ మీడియా,ఏప్రిల్06,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ చీమలవారిగూడెంలో సోమవారం సీసీ రోడ్ల పనులను సర్పంచ్ ఈసం మోతీ వీరస్వామి, సంత ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యలు ప్రారంభిచారు.రేగులగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి గాను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిలు రూ.20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నిధులతో పనులు నిర్వహించటం జరుగుతుందన్నారు. పంచాయతీలోని శివారు గ్రామాలలోని వీధులను సీసీ రోడ్లుగా మార్చటం జరుగుతుందన్నారు. గేటుకారేపల్లి రైల్వే గేటు నుండి అనంతారం గ్రామం వరకు గల రహదారి కంకర తేలి గత కొన్ని ఎండ్లుగా 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దానిని బీటీగా మార్చటానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రూ.20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు పెద్దబోయిన వెంకటనర్సయ్య, చీమల లక్ష్మి, చెవుల భద్రయ్య, ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి.

### అతి వేగమే ప్రాణాలు తీసింది

**టీ మీడియా ఏప్రిల్ 6 కొణిజర్ల :**మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజమండ్రి కి చెందిన ఉండిమట్ల వీర్రాజు, శైలజా తన కుమారుడు పదో తరగతి పూర్తి కావడంతో కెరియర్ కౌన్సిలింగ్ కి తమ కారులో రాజమండ్రి నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో పరిధిలోని కొణిజర్ల సమీపంలోనే సాగర్ కాలు బ్రిడ్జి పైన లారీని దాటవేస్తున సమయంలో మరో లారీ ఎదురుగా రావడంతో. కారు మరో లారీ కి తగలడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో జిల్లా కేంద్ర హాస్పిటల్ కు తరలిస్తుండగా కారులో ప్రయాణిస్తున్న ఉండమట్ల వీర్రాజు, శైలజా, కుమారుడు యశ్వంత్ కి కాలు కు గాయాలు తో బయట పడ్డాడు,లారీ డ్రైవర్ శ్రీనివాసరావు మృతి చెందేరు. తల్లిదండ్రులు ఒకే ఆక్సిడెంట్ లో కోల్పోతుంది యశ్వంత్ అనాలిగా మిగిలాడని చేదు నిజం స్థానికులను విషాదంలోకి నెట్టేసింది. ఈ సంఘటన తెల్లవారుజామున జరగడంతో రహదారిపై కిలోమీటర్ల పొడవు ట్రాఫిక్ జాం కావడంతో పోలీసులు స్థానికుల సాయంతో యాక్సిడెంట్ కి గురైన వాహనాలను పక్కకు తీసి ట్రాఫిక్ అంత టైం లేకుండా పంపించేశారు. ఈ సంఘటనపై కేసు

# నిబద్ధత గల మార్కిస్ట్ యర్రా శ్రీకాంత్





### -సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



**టి మీడియా, ఏప్రిల్6, ఖమ్మం:**పార్టీ తనకు అప్పగించిన పనిని ఎన్ని ఆటు ఓట్లు వచ్చినా దానిని పూర్తి చేసేవరకు విశ్రామించని మార్కిస్టు యర్రా శ్రీకాంత్ అని సిపిఐ ఎం కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.అమరజీవి యర్రా శ్రీకాంత్ వర్ధంతి సభ సోమవారం స్థానిక బోస్ బొమ్మ సెంటర్ లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం అద్యక్షతన జరిగింది.ఈ సభకు తమ్మినేని ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు.గతంలో త్రీ టౌన్ ప్రాంతం నుండి మార్కెట్ తరల కుండా ఇక్కడే వుండేలా పోరాడి విజయం సాధించిన వ్యక్తి శ్రీకాంత్ అని అన్నారు.తాను జిల్లా కార్యదర్శి గా పని చేసిన కాలంలోశ్రీ కాంత్ పోరాట పటిమ ను దగ్గర వుండి చూసానన్నారు.ఖమ్మం నగరం లో పార్టీ ఆదేశాల మేరకు జరిగిన ఇళ్ళ స్థలాల పోరాటంలో శ్రీకాంత్ ముందుండే వారన్నారు.ఖమ్మం నగరంలో కార్మిక రంగం బలోపేతం కోసం ఆయన చేసిన కృషి మాటలతో చెప్ప లేమన్నారు.అదేవిధంగా పార్టీ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర,నిరాహార దీక్షలతో పాటు జైలు జీవితం కూడా గడిపిన పోరాట యోధుడు అని కొనియాడారు నేడు జాతీయంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలలో సిపిఎం పార్టీ స్పష్టమైన వైఖరితో పోరాటాలు చేస్తుందని ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమ దాడులు కొనసాగిస్తుందని చమురు పై ఆదిపత్యం కోసం యుద్ధాలు చేస్తుందని దానిలో భాగమే అమెరికా. ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై దాడి చేస్తున్నాయి వందలాదిమంది ప్రజల ప్రాణాలను బలి తీస్తున్నాయి ట్రంపు ఆదేశాలకు కీలుబొమ్మగా భారతదేశంలో ప్రధాని మోడీ వివరిస్తున్నారు అని తమ్మినేని అన్నారు ప్రధాని మోడీ తప్పుడు విధానాల ఫలితంగా దేశం ఆర్థిక సంక్షోభంలోకి పోతుందని రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని మోడీ తప్పుడు విధానాలు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటంలో భాగస్వామ్యం కావటమే కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ కు ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ ఐదు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు ఉద్యమంలో పేద ప్రజల కోసం వారి సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థి దశ నుండి ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తిని మంచి కమ్యూనిస్టు అంటే ఎర్ర శ్రీకాంత్ అని అన్నారు నేడు కమ్యూనిస్టులపై అనేకమంది దుష్ప్రచారం చేస్తున్నారని కమ్యూనిస్టులు అంటే నాకెంతో గౌరవం. కమ్యూనిస్టు పోరాటాలు స్ఫూర్తిదాయకమని పేద ప్రజలు కష్టజీవుల పక్షాన ఉంటారని అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం కోసం వెళ్లి అక్కడ ప్రభుత్వం కొనసాగిస్తున్న వామపక్ష ప్రభుత్వం పై ముఖ్యమంత్రి పిన్ రయి విజయను పై చౌకబారు విమర్శలు చేస్తూ ఊసరవెల్లి లాగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారారని విజయన్ కు ఓటు వేస్తే మోడీకి ఓటు వేసినట్లు అని దుష్ప్రచారం చేయటం దారుణం. నేడు దేశంలో మతోన్మాదం పెరగడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ బాబ్రీ మసీద్ కూల్చివేత నుండి నేటి వరకు కాంగ్రెస్ బిజెపికి బీటిమ్ గా వ్యవహరించడమే, మతోన్మాదం పెరగటానికి కారణం ఇలా ఉంచుకొని సిపిఎం పై విమర్శలు చేయటం రేవంత్ రెడ్డికి సరైనది కాదని అన్నారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్పోరేట్ ప్రైవేటుగా వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలు మరింత బలోపేతం చేయటమే కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ కి ఇచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు.. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరం సీఐటీయూ నాయకుడిగా అనేక కార్మికుల సమస్యలపై పోరాడి యాజమాన్యాలను ఒప్పించి విజయం సాధించిన వ్యక్తి అని శ్లాఘించారు.ముఖ్యంగా ప్రతిసారి కూలీ రేట్లు పెంపు విషయంలో కార్మికులకు యాజమాన్యాలకు వారధి లా పని చేసి రేట్లు పెంచేలా కృషి చేశారని తెలిపారు.ప్రజలకు సేవ చేసేందుకు పార్టీ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండాలని కోరుకునే వారని,ఆదిశగా ప్రతీ నాయకుడు,కార్యకర్త కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు.అటువంటి ఆయన మరణం పార్టీ కి తీరని లోటన్నారు.పార్టీ శ్రేణులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## భారతీయ జనతా పార్టీ స్థాపన దినోత్సవం



**టీ.మీడియా,ఏప్రిల్6,చింతూరు:**భారతీయ జనతా పార్టీ స్థాపన దినోత్సవం సందర్భంగా చింతూరు మండలం పెద్ద సీతనపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు జెండా ఆవిష్కరణ కార్యక్రమం బిజెపి కార్యకర్తల సమక్షంలో మాజీ మండల అధ్యక్షులు రమణారెడ్డి ( చిట్టి బాబు ) జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది మాజీ మండల అధ్యక్షులు మాట్లాడుత రమణారెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపన ఉద్దేశాలు సిద్ధాంతాలు దేశ అభివృద్ధిలో పార్టీ పాత్ర గురించి వివరించారు అలాగే మోడీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతిని ప్రస్తావించారు అలాగే పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు అంతేకాకుండా స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి అద్వాని పార్టీకి అందించిన సేవల్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్యామల లక్ష్మణరావు మూట మల్లేష్ పాల్గొన్నారు.

# టైనిటాస్ కల్చరల్ ఫెస్ట్

**టి మీడియా, ఏప్రిల్6, ఖమ్మం:** స్థానిక బస్ డిపో రోడ్డు లోని టైనీ టాట్స్ హైస్కూల్ కల్చరల్ ఫెస్ట్ సోమవారం స్థానిక ఐ ఎం ఎ హాలులో వేడుకగా జరిగిందిఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యా వేత్త,ఎస్.బి. ఐ.టి,ఆర్జేసీ విద్యా సంస్థ ల అధినేత గుండాల(ఆర్ జే సీ) కృష్ణ,అడిషనల్ ఎస్పీ రామోజీ రావు హాజరయ్యారు.తొలుత వీరు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పిల్లల లో వున్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయన్నారు.ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న చైన్ స్నాకింగ్, డ్రగ్స్,విపరీతమైన సెల్ ఫోన్ ,సోషల్ మీడియా




ద్వారా వచ్చే సమస్యలను ,వాటిని ఎదుర్కొనే విధానా న్ని పిల్లల యందు తల్లిదండ్రుల యొక్క పాత్రను వివరించారు. టైనీ టాట్స్ పాఠశాల గొప్పతనాన్ని వివరిస్తూ ,మధ్యతరగతి కుటుంబాలకు విద్యను అందిస్తూ కార్పొరేటుకు దీటుగా చదువుతోపాటు సంస్కారాన్ని అందిస్తున్న కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ ను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రతి వీకెండ్ పాఠశాలలో జరుగుతాయని పిల్లలకు అన్ని రకాలుగా సంపూర్ణ విద్యను అందించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే విద్యార్థులుగా తయారు చేయడంలో టైనీ టాట్స్ ఉపాధ్యాయ బృందశీ, యాజమాన్యం గత 25 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నట్లుగా తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగాచిన్నారుల డాన్స్ ,క్విజ్, సాంగ్స్ ,రైమ్స్ ,సైన్స్ ఎక్స్పో తదితర పోటీలు వారి ప్రతిభను వెల్లడించాయిఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్, సత్యనారాయణ, సబిత , సత్యవతి,ఝాన్సీ, సౌమ్యశ్రీ ,జ్యోతి శ్రీ ,మౌనిక, అలేఖ్య ,నాగమణి ,మంజుల, పద్మజ , కవిత ,సంధ్య ,లావణ్య లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన ఐక్యవేదిక ఉద్యమకారులు

**టీ మీడియా,ఏప్రిల్06,సింగరేణి(కారేపల్లి):** తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నాయకులు అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, ఆదేర్ల శంకర్‌ను శాలువాతో సన్మానించారు. అసెంబ్లీలో ఉద్యమకారుల సమస్యలపై విజయశాంతి మాట్లాడడం అభినందనీయమని నాయకులు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారునికి స్థలం, ఇంటి నిర్మాణ సహాయం, పెన్షన్ హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో బండి వెంకట గౌడ్, ఎస్ కె .నాగోల్ మీరా, జలీల్ ,గుమ్మ వెంకటేశ్వర్లు, ఫక్రుద్దీన్, మిమిక్రీ పుల్లారావు, వరంగల్ కొమరన్న పాల్గొన్నారు.ఆదర్ల శంకర్ విజయశాంతి పై పాడిన పాట అందర్నీ ఆకర్షింపజేసింది.



## అక్రమంగా మామిడి కర్ర తరలింపు.. లారీ సీజ్

**టీ మీడియా,ఏప్రిల్06,సింగరేణి(కారేపల్లి):**అనుమతులు లేకుండా అటవీ సంపదను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కారేపల్లి అటవీ రేంజ్ అధికారులు హెచ్చరించారు. సోమవారం పాటిమీద గుంపు బీట్ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా మామిడి కర్ర లోడ్ చేస్తున్న లారీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని చూసి తప్పించుకునే ప్రయత్నం చేసినా చాకచక్యంగా అడ్డుకున్నారు. అవసరమైన వాల్టా అనుమతి పత్రాలు లేకపోవడంతో సుమారు రూ.60 వేల విలువైన మామిడి కర్రను స్వాధీనం చేసుకుని లారీని సీజ్ చేసి కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలిస్తామని తెలిపారు. లారీ యజమానిపై అటవీ చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి.శిల్ప, బీట్ ఆఫీసర్లు బి.గాంధీ, ఎస్. సిద్ధారావు, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మద్దెల పుల్లారావు పుట్టినరోజు వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 6 ,అశ్వరావుపేట:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు మద్దుల పుల్లారావు పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకను మందలపల్లి ః రోడ్డు లో మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ సభ్యులు షేక్ బుడే షాపు వద్ద ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను ఎలుగోటి మహేష్ దండాబత్తుల కాంతారావు దోద్దుల వెంకటేశ్వరరావు కొండముచ్చు నాగరాజు ఆడ మల్లి సుబ్బారావు కొల్లు శేఖర్ మడిపల్లి పోలవరం నందికొల్ల చినబాబు షేక్ కాసిం కొనకళ్ళ పుల్లారావు మునగ కృష్ణారావు పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు కేక్ కటింగ్ తదనంతరం మద్దెల పుల్లారావు ని శాలువ కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అప్పాయిగూడెంకు హైమాస్ట్ లైట్లు మంజూరు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెల్పిన సర్పంచ్ ప్రవీణ్

**టీ మీడియా,ఏప్రిల్06,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీకి వైరా ఎమ్మెల్యే హైమాస్ట్ లైటు మంజూరు చేసినట్లు సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు. సోమవారం లైట్ ఏర్పాటుకు సంబంధించి పనులు చేపట్టారు.ఈసందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మార్గదర్శకంలో అభివృద్ధి పనులు చేపట్టటం జరుగుతుందన్నారు.ఇప్పటికి గ్రామపంచాయతీలో ఆడ పిల్ల పుట్టితే రూ.5వేలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.అభివృద్ధిని నిధుల వెసులుబాటు అనుసరించి ప్రాధాన్యత క్రమంలో చేయటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి, వార్డ్ సభ్యులు వాంకుడోత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు పొత్తీయ శివాజీ, పులసం భద్రం , కుంజ వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఉల్లాసానికే క్రీడలు

**టీ.మీడియా,ఏప్రిల్6,చింతూరు:**మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయని జే కే సిటీ ఛైర్మన్ ఎండి జమాల్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం చూటూరు గ్రామంలోసిపిల్ (చుటూరు ప్రీమియర్ లీగ్) మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కేవలం గెలుపు ఓటముల కోసమే కాకుండా, క్రీడా స్ఫూర్తిని చాటుతూ స్నేహపూర్వక వాతావరణంలో పోటీలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారయ్య మార్కెట్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు ,నిర్వాహకులు, పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు నీడ.. గొడుగుల పంపిణీ

### -ఇప్పటివరకు చేసిన వితరణ కోటి రూపాయలు పైబడి



**టి మీడియా, ఏప్రిల్ 4 ,చర్ల :** కాసేపు ఎండలో బైటకి వెళ్లాలంటేనే అల్లాడిపోతాం, అలాంటిది రోజంతా ఎండలో మాడిపోయే నిరాశ్రయులు, నిరుపేద చిరు వ్యాపారుల పరిస్థితి ఎలా ఉంటుందో తలచుకుంటేనే భయమేస్తుంది. మండే ఎండలకు వడదెబ్బకి పండుటాకుల్లా రాలిపోతుంటారు అభాగ్యులు. వేసవి ఎండల్లో అవస్థలు పడుతూ చిరు వ్యాపారాలు చేసుకుంటున్న, 50 60 సంవత్సరాలు పైబడిన మహిళలు. అలాంటి నిరుపేదలకు గొడగులు ఇచ్చి వారికో నీడ చూపించారు మీకోసం మేమున్నాం సహాయక కమిటీ సంస్థ ప్రతినిధులు. మండల కేంద్రం లో ప్రతీవారం జరిగే ఆదివారం సంతలో చిరు వ్యాపారులు,వీధి వ్యాపారస్తులు ఎండ తాపానికి విలవిలాడిపోవఢం నిలువ నీడకు కూడా నోచుకోకపోవడం కడు సోచనీయం. ఈ విషయం సంతలో మీకోసం మేమున్నాం టీం సభ్యుల దృష్టికి వచ్చిన వెంటనే, దీనికి పరిష్కారంగా 50 – 60 సంవత్సరములు నిండిన మహిళా వ్యాపారులకు 7 అడుగుల వెడల్పు ఉన్న నీడ,గొడుగులను ఉచిత పంపిణీ చేద్దామనే ఉద్దేశంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, ఒక్కో గొడుగుకు – 700/– రూ చొప్పున వితరణలు సేకరించి రెండవ విడతగా తెప్పించిన 12 గొడుగులను ఆదివారం రోజున లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా చర్ల మండల ప్రజలకు విస్తృత సేవలు అందించడంలో సంస్థ ముందు వరుసలో పయనిస్తుందనీ, సుమారు 1 కోటి రూపాయల వితరణలను సేకరించి – సుమారు 1,80,000 మంది లబ్ధిదారులకు సేవలందేలా కార్యక్రమాలు చేసామనీ, ప్రస్తుతం సంతలో వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు లబ్ది చేకూరేలా ఈ నీడ గొడుగులను పంపిణీ చేస్తూన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, చింతా రామ్మోహన్ మాష్టారు, బీవీ ప్రసాద్, అభిషిక్తుని ప్రేం కుమార్, చింతలపాటి అశోక్, కొమ్మినేని నాగేశ్వరరావు, దొడ్డి తాతారావు, కుప్పాల సౌజన్య , రేగల్ల సుధాకర్, బేతా



## భారత కార్మిక ఉద్యమానికి మార్గదర్శి బీటీ రణదీవె

### కార్మిక--కర్షక రాజ్యమే అమరులకు నిజమైన నివాళి: కే నరేంద్ర

**టీ మీడియా, ఏప్రిల్ 06,సింగరేణి( కారేపల్లి):**భారత కార్మిక ఉద్యమానికి దిశానిర్దేశం చేసి సీఐటీయూ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసిన మహానేత బీటీ రణదీవె అని సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర కొనియాడారు. సోమవారం స్థానిక హమాలి అడ్డాలో బీటీ రణదీవె, ఎర్ర శ్రీకాంత్ వర్ధంతి సభ హమాలి మేస్త్రి ఆరెల్లి శ్రీరాములు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కే నరేంద్ర మాట్లాడుతూ...ఐక్యత -- పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన సీఐటీయూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్మికోద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించడంలో బీటీఆర్ చేసిన సేవలు అమోఘమన్నారు. అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా పని గంటల పెంపు, కనీస వేతనాల అమలు, సంఘం ఏర్పాటు హక్కు, సమ్మె హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కార్మికులను బలి పశువులుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా బీటీ రణదీవె, ఎర్ర శ్రీకాంత్ చూపిన పోరాట బాటలో నడవాలని పిలుపునిచ్చారు.కార్మిక--కర్షక మైత్రితో సమరశీల పోరాటాలు నిర్వహించి పాలకుల మెడలు వంచి కార్మిక కర్షక రాజ్యం సాధించడమే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ సందర్భంగా బీటీ రణదీవె, ఎర్ర శ్రీకాంత్ చిత్రపటాలకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కేలోతు రవి, హమాలీ మేస్త్రి ఆరేళ్ళి శ్రీరాములు పూలమాలలు వేశారు.కార్యక్రమంలో హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు ముక్కా సీతారాములు, రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, తురక సంపత్, తిరపయ్య, సైదులు, బాబు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి బస్టాండ్ పరిశీలన

ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైతే భద్రాచలం పేపర్ బోర్డు వాళ్లతో మాట్లాడి బస్టాండు కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెప్పించాలని కోరారు. ఆర్టీసీ ఎండీ వస్తున్న విషయం తెలుసుకుని పాల్వంచలోని కార్పొరేటర్లు అడుసు మిల్లు సాయిబాబా, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఖమ్మం డిప్యూటీ ఆర్ ఎం మల్లయ్య, కొత్తగూడెం డిఎం రాజ్యలక్ష్మి, పలువురు అధికారులు హాజరయ్యారు.

## ఫీజు దందా

విమర్శలు ఉన్నాయి. ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు ఫీజుల అంశం తెరపైకి రావడం, నియంత్రిస్తామని ప్రకటించడం సాధారణంగా మారింది.

జూన్ 12 నుంచి కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్లు ప్రారంభించాయి.

**మోక్షం లేని చట్టం**

పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుని క్యాబినెట్ సబ్ కమిటీని కూడా నియమించారు. ఆ కమిటీ ఏటా 10 శాతం వరకు ఫీజులు పెంచుకోవచ్చని సిఫార్సు చేసినా, దానిపై తుది నిర్ణయం తీసుకోలేదు. అనంతరం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 2024లో ఫీజుల నియంత్రణకు కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

రాష్ట్ర విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్' ముసాయిదాను 2025 జనవరిలో ప్రభుత్వానికి అందించింది. పాఠశాలల ఫీజులను నియంత్రించాలని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నా, ఇప్పటికీ అమలు కాలేదు. వెంటనే ఫీజుల కట్టడిపై నిర్ణయం తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డు

ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ రూబీ, ఖమ్మం రూరల్ కెజిబివి స్పెషలాఫీసర్ ఆసియా బేగం, విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజలకు నీళ్ళు కరువు

నిర్వహించారు. విశ్వవిద్యాలయం పరీక్షా నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఆదేశాల మేరకు అడిషనల్ కంట్రోలర్లు డి తిరుమలదేవి, పి వెంకటయ్య హాజరయ్యారు. వివిధ కళాశాల నుంచి వచ్చిన అధ్యాపకులకు ఆన్లైన్లో మూల్యాంకనం ఏ విధంగా చేయాలి అనే దానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఇందుకుగాను వెబ్ ఆప్షన్ ఆన్లైన్ కమిటీ సభ్యులు డెమో ద్వారా అధ్యాపకులకు వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మూల్యాంకనం వల్ల ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు త్వరితగతిన తప్పిదాలు లేకుండా ఫలితాలు ఇవ్వడానికి సాధ్యమవుతుందని అడిషనల్ కంట్రోలర్లు తిరుమల దేవి, వెంకటయ్య తెలిపారు. కేవలం డిగ్రీనే కాకుండా యూనివర్సిటీల పరిధిలో జరిగే అన్ని పరీక్షలు ఇకపై ఆన్లైన్ ద్వారానే మూల్యాంకనం నిర్వహించేందుకు యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల సంబంధించిన అధ్యాపకులు, పరీక్షల నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.